యువత క్రీడల్లోనూ రాణించాలి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, మార్చి 3: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని చేగూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సీపీఎల్ సీజన్-10 క్రికెట్ పోటీలను మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డితో కలిసి ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా ప్రతిభను గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న దేవుడి ఆశీస్సులు ఉండాలి

మల్లన్న స్వామికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొత్తూరు, మార్చి 3: మల్లన్న దేవుడి ఆశీస్సులు గొల్ల కురుమలపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్లలో ఆదివారం జరిగిన మల్లన్న బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ, ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నరసింహారెడ్డి, శంకరయ్య, దేశాల భీమయ్య, వనం బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దాత విఘ్నేశ్‌గౌడ్

చేవెళ్ల రూరల్, మార్చి 3 : చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో నిర్మించతలపెట్టిన అయ్యప్ప ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి భారీగా విరాళాలు అందజేస్తున్నారు. గొల్లపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ చంద్రయ్యగౌడ్ తనయుడు విఘ్నేశ్ గౌడ్ ఆదివారం అయ్యప్ప ఆలయ నిర్మాణానికి రూ.1.01 లక్షలను ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. అయ్యప్ప ఆలయ నిర్మాణానికి దాతల సహకారం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాస్వాములవ్వాన్నారు. కార్యక్రమంలో ఆలూర్ మాజీ సర్పంచ్ అనంతరాములు గౌడ్, కుమ్మరి కృష్ణ, యాదిరెడ్డి, మున్నూరు కాపు సంఘం ఆలూర్ గ్రామ అధ్యక్షుడు తోట శ్రీనివాస్, గ్రామ పెద్దలు మల్లారెడ్డి, తోట జంగయ్య, కమ్మరి మోహన్, ఎన్కతల పాండు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : చుక్కల మందు వేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆమనగల్లు బస్టాండ్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఆమనగల్లు ప్రభుత్వ వైద్యాధికారి పరీక్షిత్ నరేందర్

నందిగామ : కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్

చుక్కల మందుతో చక్కని జీవితం

చుక్కల మందుతో చక్కని జీవితమని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం, చేవెళ్ల, షాద్‌నగర్, కల్వకుర్తి నియోజకవర్గాల్లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు చుక్కల మందు వేశారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా చుక్కలు వేయించాలని అధికారులు సూచించారు.

ఇబ్రహీంపట్నం, మార్చి 3 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పల్స్‌పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో ధరణికుమార్ మాట్లాడుతూ..0-5సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని పోలియో కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : ప్రతి చిన్నారికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ కృపేశ్ అన్నారు. మండల పరిధిలోని ఉప్పరిగూడ గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు చుక్కలు వేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నెలకొల్పుదాం

షాద్‌నగర్‌టౌన్ : ప్రతి చిన్నారికీ పల్స్ పోలియో చుక్కలను వేయించి పోలియో రహిత సమాజాన్ని నెలకొల్పుదామని జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ నరహరి అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో షాద్‌నగర్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మితో కలిసి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పల్స్ పోలియో చుక్కలు చిన్నారుల జీవితాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు. ప్రభుత్వ దవాఖానతో పాటు పలుకాలనీల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్‌ల వద్ద చిన్నారులకు కౌన్సిలర్లు, నాయకులు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో చింహోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఎంఎల్‌హెచ్‌పీ వైద్యాధికారి సంధ్య, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీరామ, ఏఎన్ఎంలు శిరీష, సునీత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంరూల్ : ఉప్పరిగూడలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ కృపేశ్ తదితరులు

చేవెళ్లటౌన్ : అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని అంగన్‌వాడీ టీచర్ ఉమారాణి తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కులు వేశారు. చేవెళ్ల బస్టాండ్, హౌసింగ్ బోర్డు, ప్రభుత్వ దవాఖాన, పంచాయతీ కార్యాలయాల్లో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాలలో..

కడ్తాల్ : పోలియోరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోలియో చుక్కల మందు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వారు ప్రారంభించారు. పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు చందోజీ, లాయక్‌అలీ, బీచ్చానాయక్, నర్సింహ, జహంగీర్‌అలీ, రామచంద్రయ్య, లక్ష్మయ్య, నాగార్జున, భూమయ్య, సురేశ్, అంజి, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, వైద్యులు కిరణ్‌కుమార్, సంపూర్ణాదేవి, స్రవంతి, సుబ్రమణ్యం, హెచ్‌ఈవో సుధీర్‌బాబు, ఏన్ఎంలు పుష్ప, రమాదేవి, ఆశ వర్కర్లు లావణ్య, జ్యోతి, తిరుపతమ్మ, సబిత తదితరులు పాల్గొన్నారు.

మంచాల : మండలంలోని వివిధ గ్రామాల్లో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు పల్స్‌పోలియో కేంద్రాలకు వెళ్లి చుక్కల మందులను వేయించారు. మండలంలో 40 పోలింగ్ కేంద్రాల్లో నాలుగు రూట్లను ఏర్పాటు చేయగా.. అందులో ఒక మొబైల్ వ్యాను కూడా ఏర్పాటు చేశారు. మంచాల, ఆరుట్ల ప్రాథమిక వైద్య కేంద్రాల్లో 4800 మందికి చుక్కలు వేయనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు చీరాల రమేశ్, శేఖర్‌రెడ్డి, కావలి శ్రీనివాస్, అనిత, నరేందర్‌రెడ్డి, రాందాస్, రాజేశ్వరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : చిన్నారుల చక్కని భవిష్యత్‌కు పోలియో చుక్కలు తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి, బస్తేపూర్ గ్రామ ప్రత్యేక అధికారి తులసి అన్నారు. పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో భాగంగా ఆమె బస్తేపూర్ గ్రామంలో ఐదేండ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవ్‌దాస్, అంగన్‌వాడీ టీచర్ స్వప్న, ఆశ వర్కర్ మాలతి, అంగన్‌వాడీ ఆయా చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో గల బ్రిలియంట్ పాఠశాలలో పోలియో కేంద్రం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, నాయకులు సత్యనారాయణ, షకీలబేగం, ప్రవళిక, పావని, స్వప్న పాల్గొన్నారు.

శంకర్‌పల్లి : దేశంలో పోలియో రహిత సమాజాన్ని స్థాపించాలని ఎంపీడీవో వెంకయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. బస్టాండ్ ఆవరణలో పోలియో చుక్కలను వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అంజనీకుమార్, అశోక్, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ నరహరి, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

యాచారం : పోలియో రహిత సమాజమే ధ్యేయంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం మండలంలో విజయవంతమైంది. వైద్యులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశవర్కర్లు, దవాఖాన సిబ్బంది 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. మొత్తం 44 బూత్‌ల ద్వారా 5810 మంది చిన్నారులకు గాను 5636 మందికి చుక్కల వేశారు. ఆదివారం పోలియో చుక్కలు వేసుకోని చిన్నారులకు సోమవారం ఇంటింటికి తిరిగి వేయనునట్లు మండల వైద్యాధికారిణి రాజ్యలక్ష్మి తెలిపారు.

కొత్తూరు : రెండు చుక్కల మందు వేసుకోవడం వల్ల చిన్నారులు చక్కని జీవితాన్ని పొందుతారని కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి హరికిషన్, సూపర్ వైజర్ చిట్టిబాబు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్, ఆశ వర్కర్లు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆమనగల్లు బస్టాండ్‌లో..

ఆమనగల్లు : మండల వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని సూర్యలక్ష్మి కాటన్ మిల్లు, ఆమనగల్లు బస్టాండ్‌లో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ పరీక్షిత్ నరేందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో తిరుపతిరెడ్డి, సూపర్ వైజర్ శ్రీనివాస్, ఆశ వర్కర్ సల్మా, అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నందిగామ : నందిగామలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, చేగూరులో ఎంపీపీ ప్రియాంకగౌడ్, ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రారంభించారు. చిన్న పిల్లలకు తప్పని సరిగా చుక్కలను వేయించాలని సూచించారు.

మొయినాబాద్ : సంపూర్ణ ఆరోగ్యానికి పోలియో చుక్కలు ఎంతో దోహదపడుతాయని చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు సీఎస్ రంగరాజన్ అన్నారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన చిన్నారులకు చుక్కల మందు వేశారు.



కడ్తాల్ : చుక్కలు వేస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

శంకర్‌పల్లి : చిన్నారికి చుక్కలు వేస్తున్న ఎంపీడీవో వెంకయ్య

కొత్తూరు బస్టాండ్ వద్ద పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ బాలాజీ

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆమనగల్లు, మార్చి 3 : మండల కేంద్రంలోని ఓ కల్యాణ మండపంలో ఆదివారం ఆమనగల్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 2003-2004 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ కౌన్సిలర్లు దుడ్డు కృష్ణ యాదవ్, గోరటి చెన్నకేశవులు, మాజీ వార్డు సభ్యుడు జంతుక అల్లాజీ, కంబాలపల్లి రమేశ్, ఎర్రవోలు శ్రీను, కొప్పు కృష్ణ, శేఖర్, నర్సింహ, నాగుల శ్రీను , వెంకటేశ్, రంజిత్ , విజయ్‌కుమార్, చాంద్‌పాషా పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

రాగి అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, లయన్స్ క్లబ్ సభ్యులు

కడ్తాల్, మార్చి 3 : లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో చేపడుతున్న సేవ కార్యక్రమాలు ప్రశంసనీయమని జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గంప లక్ష్యయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్ గుప్తా సహకారంతో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ గంగాపురం చెన్నకిషన్‌రెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన రాగి అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. ఎండలకు రాగి అంబలి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నర్సింహ, బీచ్చానాయక్, లయన్స్ క్లబ్ సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, గంప శ్రీను, పిప్పళ్ల వెంకటేశ్, రాజేందర్‌యాదవ్, భిక్షపతి, పీఆర్వో పాషా, నాయకులు మల్లప్ప, వీరయ్య, లాయక్‌అలీ, ఎల్ఎన్ లక్ష్మయ్య, జహంగీర్‌అలీ, రామకృష్ణ, పాండు, కుమార్ గౌడ్, మహేశ్, చందర్ పాల్గొన్నారు.

ఆకుతోటపల్లి చర్చి అభివృద్ధికి సహకరిస్తా

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, మార్చి 3 : మండలంలోని ఆకుతోటపల్లి చర్చి అభివృద్ధికి సహకరిస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం ఆకుతోటపల్లి గ్రామంలో వందేండ్ల ఓమ్ మిషన్ చర్చి సంబురాలు పాస్టర్ జీకే రూపస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఎంబీ చర్చిని వారు ప్రారంభించారు. అనం తరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వందేండ్ల వేడుకలు జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు నారాయణ, ఎంబీ చర్చి సంఘం అధ్యక్షుడు ఆశీర్వాదం, సంఘం కోశాధికారి టైటాస్, జగన్, విజయ్, బిన్ని, లాజర్, రాజారాత్నం, బుచ్చయ్య, బాలరాజు, విజయ్‌చందర్, కుమార్, చందు, వసంత్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కడ్తాల్, మార్చి 3 : నిత్యం యోగాసనాల సాధనతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని సీజీఆర్ సభ్యుడు రజనీకాంత్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చరికొండ గ్రామంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ సహకారంతో పర్యావరణ బాల చైతన్య కేంద్రం ఆధ్యర్యంలో రైతులకు సన్మానం, విద్యార్థులకు యోగాసనాల ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్నతనం నుంచే యోగాను నేర్పించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. అనంతరం రైతులు, వృద్ధులను సన్మానించారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకురాలు మమత, ఎంపీటీసీ రాములు గౌడ్, నాయకులు నర్సింహాగౌడ్, ఉమా, నాగరాణి పాల్గొన్నారు.

యోగాసనాల ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు ప్రదానం

ఇబ్రహీంపట్నం, మార్చి 3 : యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని జడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, ఆదిబట్ల కౌన్సిలర్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. పల్లె రజనీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదిబట్ల ప్రీమియర్‌లీగ్ ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పల్లె గోపాల్‌గౌడ్, పల్లె బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న పల్లె రజనీకాంత్‌గౌడ్ తదితరులు

రైలు కిందపడి వ్యక్తి మృతి

కొత్తూరు, మార్చి 3: రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కొత్తూరు మున్సిపాలిటీలోని తిమ్మాపూర్ వద్ద ఆదివారం జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్ వివరాల ప్రకారం.. ఆదివారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి చనిపోయాడు. మృతుడు 35 నుంచి 40 ఏండ్ల వయసు కలిగి ఉంటాడు. మృతుడికి సంబంధించి ఎలాంటి వివరాలు తెలియలేదు. స్టేషన్ మాస్టర్ విజయకుమార్ ఫిర్యాదు మేరకు రైల్వే హెచ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా శివ జయంతి

శివజయంతిని పురస్కరించుకుని శాంతి జెండాను ఆవిష్కరిస్తున్న బీకే లక్ష్మి

షాబాద్, మార్చి 3: ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శివ జయంతి ఉత్సవాలు ఆదివారం షాబాద్ మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహకురాలు బీకే లక్ష్మి శాంతి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...శివ జయంతి అనగా పరమాత్మ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. యోగా మానసిక ఒత్తిడికి గురి కాకుండా చేస్తుందన్నారు. ఆత్మ, పరమాత్మ గురించి క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములు

ఆమనగల్లు, మార్చి 3 : మండల కేంద్రంలోని మార్కండేయ శివాలయం ఆదివారం శివనామస్మరణతో మార్మోగింది. కొన్ని రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన శివస్వాములు.. ఇరు ముడి కట్టుకుని కాలినడకన శ్రీశైలంలోని భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయానికి వెళ్లారు. వారిలో గణేశ్, అమర్, సాయి, మహేశ్, శివ, అంజి, నిఖిల్, వేణు, చింటు, వినోద్, అరవింద్, వికాస్, నందు ఉన్నారు.

1997-1999 బ్యాచ్ చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఓఏఎస్ గ్రూపు) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కళాశాలలో ఘనంగా జరిగింది. నాటి విషయాలను గుర్తు చేసుకున్నారు. -చేవెళ్లటౌన్, మార్చి 3